

నాగోల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మంగళ హారతులతో స్వాగతం పలికి నుదుట తిలకం దిద్దుతున్న మహిళ



నాగోల్‌లో ప్రచారానికి విచ్చేసిన ఎమ్మెల్యే చేతికి తావీజు కడుతున్న ముస్లిం సోదరుడు



సరూర్‌నగర్ ఇందిరా ప్రియదర్శిని పార్కులో వాకర్స్ సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

# హామీలు నెరవేర్చా.. ఆదరించి ఓటు వేయండి

- పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలి
- దేశానికే ఆదర్శంగా సీఎం కేసీఆర్ పాలన
- బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం
- ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, నవంబర్ 11: ఎల్బీనగర్ నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో రెండు దశాబ్దాలుగా ఉన్న తీవ్ర సమస్యలను పరిష్కారం చేశామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. శనివారం సరూర్‌నగర్ ఇందిరా ప్రియదర్శిని పార్కులో వాకర్స్‌ను కలిసి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఎన్నికల్లో పార్టీల హామీలుగా ఉంటున్న గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ సమస్యను, ఇండ్ల స్థలాల రిజిస్ట్రేషన్ల సమస్యను, చెరువుల సుందరీకరణను, పార్కుల అభివృద్ధిని చేసి చూపించామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నామని, మరింత అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌కు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎల్బీనగర్ ప్రజల ముందుకు ప్రతిపక్ష పార్టీల నాయకులు అసత్య ఆరోపణలతో వస్తున్నారని, ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలన్నారు. తాము ఏం చేస్తామో చెప్పకుండా వ్యక్తిగత ఆరోపణలకు దిగుతున్న సదరు పార్టీల నాయకులు మోసాలతోనే కాలం గడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ముద్రబోయిన శ్రీనివాస్‌రావు, కొప్పుల విఠల్‌రెడ్డి, చెరుకు సంగీతా ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### రిజిస్ట్రేషన్లు, యూఎల్‌సీ సమస్యకు పరిష్కారం..

మన్సూరాబాద్, నవంబర్ 11: జీఓ నం.118 ద్వారా ఉపశమనం పొందిన మన్సూరాబాద్ డివిజన్ పరిధి బాలాజీనగర్, వివేకానందనగర్, శ్రీరామహిల్స్‌కాలనీ, పద్మావతికాలనీ, రాగాల ఎన్‌క్లేవ్ కాలనీవాసులు శనివారం సహారాస్టేట్స్‌కాలనీ సమీపంలోని ఎస్‌వీ కన్వెన్షన్ హాల్లో బాలాజీనగర్ కాలనీ అధ్యక్షుడు దుర్గెంపూడి సాంబిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. కొందరు అధికారులు చేసిన తప్పిదం వలన గత ఇరవై ఏండ్లుగా సుమారు 1500 ఇంటి యజమానులు ఎదుర్కొంటున్న యూఎల్‌సీ సమస్యకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పరిష్కారం చూపారని కాలనీవాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. జీఓ నం.118 ద్వారా ఇప్పటికే యూఎల్‌సీ సమస్యతో పాటు రిజిస్ట్రేషన్ల సమస్యకు పరిష్కారం చూపడం జరిగిందని.. 36 కాలనీలకు ఉపశమనం లభించిందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆటోనగర్ డంపింగ్ యార్డు స్థలంలో అందమైన పూలవనాన్ని ఏర్పటు చేస్తామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికోసం కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు వేమిరెడ్డి నర్సింహారెడ్డి, జక్కిడి రఘువీర్‌రెడ్డి, కాలనీలవాసులు దుర్గెంపూడి సాంబిరెడ్డి, ఎం.నర్సింహారెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### నాగోల్ డివిజన్‌లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రచారం..

నాగోల్ డివిజన్ పరిధి విశాలాంధ్రకాలనీ, రాఘవేంద్రకాలనీ, లేక్‌వ్యూ అపార్ట్‌మెంట్స్, శైలజాపురికాలనీ, అవెన్యూ హోమ్స్, జైపురికాలనీ, సాయి నారాయణకాలనీల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం జైపురికాలనీలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే సమక్షంలో పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంట్లూరు వెంకటేశ్‌గౌడ్, అనంతుల రాజిరెడ్డి, తూర్పాటి చిరంజీవి, చెరుకు సంగీత, ప్రమీల, శిల్ప, మైసయ్య, సీతారాములు, కట్టా ఈశ్వరయ్య, యాదగిరి, శ్రీను, ఉమాదేవి, చంద్రకళ, సతీశ్‌యాదవ్, రమేశ్, అశోక్‌యాదవ్, భాస్కర్‌యాదవ్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి.. ఆదరించండి

హయత్‌నగర్, నవంబర్ 11: సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశారని, మీ ఇంటి ముందు జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటువేసి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల కోఆర్డినేటర్ దేవిరెడ్డి రణధీర్‌రెడ్డి, హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, బీఆర్ఎస్ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్ అభ్యర్థించారు. శనివారం హయత్‌నగర్ డివిజన్‌లోని ఓల్డ్ విలేజ్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ జనరల్ సెక్రటరీ యానాల కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు నక్క రవీందర్‌గౌడ్, దీపావళి శ్రీకాంత్, ఎల్బీనగర్ నియోజకవర్గం మహిళా విభాగం జనరల్ సెక్రటరీ టి.లీల, తదితరులు పాల్గొన్నారు.

### మన్సూరాబాద్‌లో..

మన్సూరాబాద్, నవంబర్ 11: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా మధురానగర్, బెతెస్థాకాలనీ, ఆదిత్యానగర్, వినాయక్‌నగర్ కాలనీల్లో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తంరెడ్డి, నర్రి వెంకన్నకురుమ, ఏలుకొండ రాంకోటి, రామాచారి, శంకర్ కురుమ, జగదీశ్‌గౌడ్, నర్సింహ గౌడ్, ప్రవీణ్‌రెడ్డి, నర్రి అంజయ్య, నర్రి లింగం, దుర్గారావు, సతీశ్, జాకీర్, నాయిని నరేందర్‌రెడ్డి, రామకృష్ణ, నాంపల్లి వెంకటేశ్, నరేశ్ పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Date: 11/11/2023

The general public hereby informed that my client **Syed Moinuddin Ghori,** S/o. Late Syed Mohiuddin, Aged 54 Years, Occ: Business, R/o. H.No. 16- 9-421/1, Near Water Tank, Old Malakpet, Hyderabad-500 036 has entered into an agreement of sale with joint owners i.e., **1. Smt. Anees Fatima,** W/o. Gudical Shaik Noor Ahmed, Aged 57 Years, Occ: Household, R/o. H.No. 2-3-556, Plot No. 7, Sai Nagar, Road No. 2, Nagole, GSI Post, Hyderabad-500 068, **2. Mir Khaja Aliuddin,** S/o. Late Mir Shafiuddin, Aged 57 Years, Occ: Pvt. Employee, R/o. H.No. 10-2-510/1/5, Opp. Union Bank, Asif Nagar, Hyderabad-500 028, **3. Mir Fareeduddin,** S/o. Late Mir Shafiuddin, Aged 51 Years, Occ: Pvt. Employee, R/o. H.No. 10-2-510/1/5, Opp. Union Bank, Asif Nagar, Hyderabad-500 028 and **4. Meer Yousfuddin,** S/o. Late Mir Shafiuddin, Aged 49 Years, Occ: Pvt. Employee, R/o. H.No. 10-2-510/1/5, Opp. Union Bank, Asif Nagar, Hyderabad-500 028 on 09-11-2023 to purchase a land bearing Plot No. 366 admeasuring 300 Sq. Yards which is equivalent to 250.8 Sq. Mts., in Survey No. 270 and 271 in Pedda Amberpet Village, formerly Hayath Nagar, Revenue Mandal now under Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District, formerly Pedda Amberpet Gram Panchayat, now under Pedda Amberpet Municipality, and paid the earnest amount to them. If any person (s) has/have any objection in respect of this transaction may approach the undersigned along with relevant document within (7) days from the date of this notice, failing which my client will complete the sale transaction thereafter, no objection will be entertained.

**MIR TAQI HUSSAIN,** Advocate
H.No.-3-6-762/16, St. No. 14,
Himayath Nagar, Hyd-29.
**Cell No. 9346456257, 9985593000.**




